# అరటి పండ్ల ఉత్పత్తి సంబంధించి – మోడల్ వ్యవసాయ ఒప్పందం

..............................వద్ద గల (ఇటు పిమ్మట "కంపెనీ" అని పేర్కొనబడు, తన కార్యాలయము ఉండి ..........................చే మరియు ....................................వారి మధ్య ఈ వ్యవసాయ ఒప్పందము ("ఒప్పందము") చేసుకొనడమైనది.

మరియు

తండ్రి పేరు ....................................................

చిరునామా ....................................................

....................................................

(ఇటు పిమ్మట "రైతు"గా పేర్కొనబడు)

(ఇటు పిమ్మట వ్యక్తిగతముగా (వైయుక్తికముగా) ఒక ''పక్షకారుంగా'' మరియు సమిష్టిగా "పక్షకారులుగా" పేర్కొనబడు ప్రతి రైతు మరియు కంపెనీ)

**అవతారిక**

భారతదేశంలో / నుండి ప్రపంచ స్థాయి పండ్లను ఉత్పత్తి చేయు నిమిత్తము అత్యంత ఆధునికమైన సాంకేతిక పరిజ్ఞానము మరియు ఉత్పత్తి సాంకేతిక పద్ధతులను ప్రదేశపెట్టుటకై రైతులతో కలసి పనిచేయుటపై కంపెనీ దృష్టిసారించినందుననూ.

(భారతదేశంలోని)..............రాష్ట్రం,......................జిల్లా,....................తాలుకా, ....................నివాసి అయిన రైతు శ్రీ /శ్రీమతి /మిస్సర్సు,..................... తండ్రి /భర్త /భార్య...................ఆయన / ఆమె / వారు (భారతదేశంలోని) ...........................రాష్ట్రం, .....................జిల్లా..................... తాలుకా,........................గ్రామం పరిధిలో............................. రెవెన్యూ సర్వే నెంబరులో వ్యవసాయ భూమి స్వాధీనతను కలిగి, ................ఎకరముల విస్తీర్ణం గల భూమిని కలిగివున్నారు, ఆయన / ఆమె / వారు పైన పేర్కొన్న భూమిలో అరటి పండ్ల సాగు చేయుటకు ఆసక్తి కలిగివున్నారు మరియు నాణ్యతగల అరటి పండ్లను సాగు చేయుటలో ఆయనకు / ఆమెకు మార్గదర్శకత్వం వహించ వలసిందిగాను మరియు ఆయన / ఆమె యొక్క ఉత్పత్తిని మార్కెటు చేయుటలో

మద్దతునివ్వవలసిందిగాను కంపెనీని అభ్యర్ధిస్తున్ననూ. అందువల్ల, ఇప్పుడు పక్షకారులు ఈ క్రింది విధముగా ఇందుకు అంగీకరిస్తున్నారు :

1. <u>నిర్వచనములు</u>

1.1. ఒప్పందము అనగా అరటి ఉత్పత్తి మరియు కొనుగోలు కొరకు మాత్రమే ఒప్పందం అని అర్థము.

1.2 "అరటి పండ్లు" అనగా సాగుకు కంపెనీ యుక్తమని భావించునట్టి అరటి పండ్ల క్యావెండిష్ రకం, గ్రాండ్ నాయినె (జి9) లేదా ఏదేని ఇతర రకం అని అర్థము, ఆ విధముగా ఇందు నుంచి కాలపరిమితి కాలంలో ఎప్పటికపుడు వ్రాతపూర్వకముగా రైతుకు తెలియజేయును.

1.3 పక్షకారులు (పార్టీలు) అనగా రైతు మరియు కంపెనీ అని అర్థము మరియు పక్షకారు అనగా రైతుగాని లేదా కంపెనీ గాని అని అర్థము.

1.4 ఉత్పత్తి అనగా ఈ ఒప్పందంలో నిర్ధిష్టపరచిన భూమి నుండి కోతకు సిద్ధముగావున్న లేదా కోత కోసిన అరటిపండ్లు అని అర్థము.

1.5 "బట్వాడా స్థలము"ను భూమికి సంబంధించి, రైతు కోతకోసిన అరటి పండ్లు గల స్థలము.

1.6 ప్రాజెక్టు అనుపద పరిధి యందు ప్రస్తుత ఒప్పందం క్రింద రైతులు నిర్వహించు వ్యవసాయము చేరి వుండును మరియు ప్రస్తుత ఒప్పందం నిబంధనల ప్రకారం ఉత్పత్తి కొనుగోలుకు కంపెనీ బాధ్యత వహించుట అని అర్థం.

1.7 "గరిష్ఠ అవశేష పరిమితి" అనగా అరటి పండ్లను పరీక్షించు సమయంలో కనుగొనవలసినందున భారత ఆహార భద్రత, ప్రమాణాల చట్టములో ఏదేని ఇతర శాసనం క్రింద విహితపరచినట్టి రసాయినిక అవశేష స్థాయి అని లేదా ఎగుమతి చేయు సందర్భంలో, అరటి పండ్లను అమ్మకం ద్వారా పంపిణీ చేయుటకు ఉద్దేశించినపుడు రసాయినిక అవశేషం విషయంలో ఆ ప్రాంతపు మార్కెటు

పొందుపరచిన గరిష్ఠ ప్రమాణమును మించరాదు అని అర్థం.

1.8 "కోత కోయుటకు ఉత్తరువు" అనగా ఈ క్రింద నిర్థిష్ట పరచినట్టి కంపెనీ యొక్క వ్రాత పూర్వకమైన ఆదేశములు :

ఎ. అరటి పండ్ల కోత / కోయు తేదీ, సమయము;

బి. అరటి పండ్ల శ్రేణి, జీవిత కాలము

1.9 తిరస్కరణలు అనుపదము కంపెనీచే నిర్ధారించబడినట్టి ఇందుకు అనుబంధం – డిలో నిర్ధిష్టపరచిన నాణ్యత ప్రమాణాలు లోపించిన అరటిపడ్లకు వర్తించవలెను.

1.10 "నిలుపుదల ఉత్తరువు" అనగా విహితపరచబడినట్టి కంపెనీ సాంకేతిక (పరిజ్ఞానమును/ఆదేశములను రైతు పాటించకపోవడాన్ని కనుగొన్న మీదట మరియు ఇక నుంచి అనుబంధం 'సి'లో ప్రకటించిన కనీస రేటు జారీని అనుసరించి కోత వరకు కంపెనీకి బట్వాడా చేయుటకు అరటిపండ్ల కోతను లేదా (తదనంతరం ఏ సమయములోనైనను కంపెనీచే జారీ చేయబడిన మునుపటి కోత ఉత్తరువును వెంటనే విరమింపజేయుటకై) ఏ సమయములోనైనా రైతుకు జారీచేయబడిన కంపెనీ యొక్క వ్రాత పూర్వకమైన ఆదేశములు అని అర్థము.

1.11 అట్టి కంపెనీ లేదా కార్పొరేషను చేర్చబడిన అధికారితో పరిధి గల చట్టము క్రింద ఏదైనా సమానమైన లేదా పోలిన ప్రొసీడింగులను చేర్చుటకు వీలుగా కంపెనీ లేదా కార్పొరేషను "మూసివేయడం", రద్దుచేయడం,ను అన్వయించుకొనవలెను లేదా పరిసమాప్తి, మూసివేయడం, పునర్వ్యవస్థీకరణ, రద్దు, ఏర్పాటు, రక్షణ లేదా రుణ గ్రహీతల విముక్తిని కోరటంతో సహా అట్టి కంపెనీ లేదా కార్పొరేషను వ్యాపారమును నిర్వహించు ఏదైనా అధికారి పరిధి.

2. <u>ఒప్పందపు కాలపరిమితి</u>

2.1 ..................తేదీ నుండి ఒప్పందం అమలు కావలెను.

2.2 పక్షకారులు దేశీయ మార్కెట్ లేదా అంతర్జాతీయ ఎగుమతులలో ప్రాసెస్సింగు

అమ్మకం కాలపరిమితితో సహా ఒక పంట సీజను కాలంలో కలసి పని చేయడానికి అంగీకరించారు. అతను / ఆమె అరటి పండ్ల సాగు, ఉత్పత్తి కోసం అంకితమయ్యేటట్లు, అట్టి ఒప్పందపు కాలంతో నిరంతర ప్రాతిపదికపై కంపెనీతో కలసి పని చేసేటట్టు రైతు చూడవలెను.

2.3 ఒప్పందపు అమలు తేదీ నుండి మొదటి కోతకు పక్షకారులు కలసి పని చేయుటకు కూడ వారు అంగీకరించవలెను. ఈ అనుభవం ఆధారంగా ఇరు పక్షకారులు తరువాతి సంవత్సరంలో ఒప్పందమును కొనసాగించేలా లేక కొనసాగించ కూడదు అనే విషయాన్ని పరస్పరం నిర్ణయించుకొనవలెను.

2.4 పక్షకారులు మరొక పంట సీజనుకు ఒప్పందమును పరస్పరం పొడిగించుకొనవచ్చును.

3. <u>వ్యవసాయ ఉత్పత్తి వివరణ</u>

3.1 సాగుకు కంపెనీ తన యొక్క సొంత అలోచన ప్రకారం తాను యుక్తమని భావించునట్టి అరటి పండ్లు క్యావిండెస్ రకం, గ్రాండ్ నాయిని (జి9) రకమునకు లేదా ఏదేని ఇతర రకమునకు మాత్రమే ఒప్పందం పరిమితమై ఉండవలెను.

4. <u>నాణ్యత వివరణ</u>

4.1 అనుబంధం 'డి' లో పేర్కొనబడిన నాణ్యత వివరణలకు వర్తించు అరటి పండ్లను మాత్రమే సమ్మతించవలెను. పగిలిన, పాడైన, ఎక్కువ మగ్గిపోయిన మరియు తొక్క రంగు సముచితంగా లేని పండ్లను సమ్మతించరాదు.

4.2 తొక్క ఎండిన అరటి పండ్లను సమ్మతించరాదు.

4.3 అనుబంధం 'డి'లో పేర్కొనబడిన నిర్ణయ ప్రమాణాలకు అనువుగాలేని ఉత్పత్తినంతటిని సమ్మతించరాదు.

5. <u>పాత్రలు, బాధ్యతలు</u>

5.1 అనుబంధం 'డి'లో పేర్కొనబడిన కంపెనీ యొక్క నాణ్యత వివరణల ప్రకారం, అవతారికలో పేర్కొనబడిన భూమిపై అరటి పండ్లను పెంపకం చేసి పంట కోత

కోయుటకు రైతు అంగీకరించవలెను. అరటి మొక్కలను నాటడం కోసం కంపెనీ యొక్క ఎటువంటి జోక్యం లేకుండా రైతు స్వంత ఆలోచన ప్రకారం అరటి టిస్యూకల్చర్ (కణజాల సేద్యం) మొక్కలను కొనుగోలు చేయవలెను.

5.2 రైతు కంపెనీ లేదా దాని యొక్క సర్వీసు ప్రొవైడరు సిఫారసు చేసిన సామగ్రి, రసాయనాలను ఉపయోగించడానికి మరియు శాసనం ద్వారా అవసరమగునట్టి భద్రతా సాధనములను ఉపయోగించడానికి కట్టుబడి ఉండటంతో సహా, కంపెనీ లేదా దాని యొక్క సాంకేతిక సర్వీసు ప్రొవైడరు ద్వారా విహితపరచిన సాంకేతిక పరిజ్ఞానమును అనుసరించి, కట్టుబడి ఉండవలెను. కంపెనీ అట్టి వివరణలను, ఆపరేషన్లను వ్రాతపూర్వకముగా రైతుకు నిర్దిష్టపరచవలెను. అట్టి వివరణల ప్రాజెక్టు కోర్సును మార్పు చేయవచ్చును.

5.3 భూమి అభివృద్ధి, మౌలిక సదుపాయముల అభివృద్ధి, నాణ్యత గల మొక్కలను నాటు సామగ్రి, మొక్కలను నాటడం, మొక్కల సంరక్షణ కార్యకలాపములు, పండ్ల సంరక్షణ కార్యకలాపములను ఏర్పాటు చేయడం, ఫెర్టిలైజరు మరియు పోషణ, బిందు సేద్యం మరియు యాజమాన్యం ఏర్పాటు, సాగుకు నీరు, కలుపు మొక్కల నియంత్రణ, యాజమాన్యం, పారిశుద్ధ్యం, తెగుళ్ళు మరియు కీటక మందుల నిర్వహణ, పంట కోత కోయడం మరియు నాణ్యత ఉత్పత్తికి ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఏదేని ఇతర నిర్వహణ వంటి కార్యకలాపములకు పరిమితం కానట్టి వాటితో సహా అన్ని ప్రాజెక్టు అభివృద్ధి, పంట కోతకు ముందు మరియు పంట కోత కార్యకలాపములను అతని యొక్క / ఆమె యొక్క సొంత వ్యయం, నష్ట పూచీపై నిర్వర్తించవలసిన అవసరం ఉంది.

5.4 రైతు, కంపెనీ యొక్క పర్యవేక్షణ క్రింద పిలక మొక్కలను ఎంపిక చేయు నిర్వహణ కోసం అతను / ఆమె యొక్క వ్యయంతో పని వారిని మరియు అవసరమగు పనిముట్లను ఏర్పాటు చేయవలెను.

5.5 కంపెనీ దానికి వ్యయం అయినప్పటికి పండ్ల సంరక్షణ కార్యకలాపములను

అమలు చేయడం కోసం (లేబరు ఛార్జీలు మరియు బడ్ ఇంజక్షను, గెలలకు పిచికారి చేయటం, గెలను కప్పి ఉంచు సంచి, రిబ్బన్, స్ప్రే పంపులు మున్నగు వాటికి అవసరమగు రసాయనాలు వంటి పండ్ల సంరక్షణ సామగ్రి వ్యయంతో సహా) నేరుగా గాని, ఏదైనా ఏజన్సీ ద్వారా గాని నియోగించబడిన పనివారల ద్వారా అరటి పండ్ల పంట పొలాలలో బడ్ ఇంజక్షన్, గెలలపై పిచికారి చేయడం, అరటి పువ్వులను తొలగించడం, పండుకు అడ్డం వచ్చే వాటిని తొలగించడం, పనికి రాని హస్తములను తొలగించడం, రిబ్బన్ ట్యాగింగు మరియు గెలలకు సంచులను తొడగడం వంటి పండ్ల సంరక్షణ కార్యకలాపములను అమలు చేయు నిమిత్తం పనివారలను ఏర్పాటు చేయడానికి సదుపాయం కల్పించవలెను, అయితే రైతు కూడా సకాలంలో అవసరమయినంత మంది పనివారలను ఏర్పాటు చేయడానికి మరియు సకాలంలో పండ్ల సంరక్షణ కార్యకలాపములను అమలు చేయుటకు బాధ్యత వహించవలెను. పండ్ల సంరక్షణ కార్యకలాపములకు అవసరమగు సమస్తముకు ఛార్జీలు, వ్యయమును కంపెనీ సమకూర్చవలెను. లేదా వాటికి ఆర్థిక సహాయమును ప్రభుత్వం సమకూర్చినను లేదా కంపెనీ అడ్వాన్సుగా సమకూర్చనగును లేదా అంగీకరించిన నిబంధనల ప్రకారం రైతు భరించవలెను.

5.6 రైతు అతని / ఆమె సొంత వ్యయంతో నేరుగా సూర్యరశ్మి తగులుతున్న గెలలన్నింటికి న్యూస్ పేపర్లను కప్పవలెను.

5.7 క్రిందకు ఒరిగిపోయే అవకాశాన్ని నివారించు నిమిత్తం గెలలు పడిపోకుండా ఆధారమిచ్చుటకై రైతు, అతను / ఆమె యొక్క సొంత వ్యయంతో సకాలంలో తగు విధముగా ఊత కర్రలను ఏర్పాటు చేసేటట్టు చూడవలెను.

5.8 రైతు అతను / ఆమె యొక్క సొంత వ్యయంతో పంట బీమా చేయవచ్చును.

5.9 రైతు అతను / ఆమె సొంత ఖర్చుతో నేల, ఆకు మరియు నీటి విశ్లేషణ చేయించవలెను.

5.10 రైతు ప్రపంచ జి.ఎ.పి. ధ్రువీకరణ ఏదేని ఉన్నట్లయితే దాని కొరకు అవసరమగు అన్ని కార్యకలాపాలను పూర్తి చేయవలెను.

5.11 అవసరమయినట్లయితే, కంపెనీ ప్రతినిధి పర్యవేక్షణ క్రింద అరటిపండులో అనుమతించదగు పరిమితి లోపల రసాయనిక అవశేషముల కొరకు అవసరమగు జాగ్రత్తలన్నింటిని తీసుకొనవలెను.

5.12 ఉత్పత్తి తరువాత, కంపెనీ తన యొక్క సొంత వ్యయంతో నాణ్యత ప్రమాణాలను పాటించుటకై అరటి పండ్ల ఉత్పత్తిని కంపెనీ తనిఖీ చేయవచ్చును.

5.13 కంపెనీ తన యొక్క సొంత వ్యయం మరియు నష్ట పూచీతో ఇతర విధముగా అంగీకరించిననే తప్ప, అన్ని పంట కోత అనంతర కార్యకలాపములన్నింటిని నిర్వర్తించవలసిన అవసరం ఉంది. అయితే ఈ క్రింది కార్యకలాపములకు పరిమితంగా ఉండరాదు.

5.13.1 వ్యవసాయ క్షేత్రం స్థాయి వద్దనే ఎంపిక / గ్రేడింగు / ప్యాకేజింగు చేయవలెను.

5.13.2 ఉత్పత్తిని కేంద్ర పంపిణీ సెంటరుకు రవాణా చేయడం.

5.13.3 శీతలీకరణ చేయుటకు ముందు మరియు శీతలీకరణ గిడ్డంగి నిర్వహణలు

5.13.4 ప్యాక్ హౌస్ నిర్వహణలు

5.13.5 ఎగుమతి మరియు దేశీయ అమ్మకాలు.

5.14 కంపెనీ, నాణ్యత గల ఉత్పత్తి కోసం రైతులకు మార్గదర్శకత్వం వహించేందుకు అరటి పండ్ల ఉత్పత్తిలో అనుభవం కలిగివున్న సాంకేతిక పరిజ్ఞాన వ్యక్తిని ఏర్పాటు చేయవలెను.

5.15 ప్రాజెక్టులో ఆయా సమయములందు ప్రభుత్వ నిబంధన / ప్రమాణాల ప్రకారం ప్రాజెక్టులో సంబంధిత సహసంబంధ అర్హులైన రైతులకు వేర్వేరు కార్యకలాపాలపై ఆర్థిక సహాయాన్ని అందించడం కోసం రైతుకు వీలు కల్పించేందుకు కంపెనీ సంబంధిత ప్రభుత్వ ఉద్యానవన శాఖతో సమన్వయం చేయవలెను. ఆర్థిక సహాయాన్ని పొందేందుకు రైతులు కూడ అవసరమగు తగిన పత్రములను

సకాలంలో సమకూర్చవలెను.

5.16 రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వముతో సమన్వయం చేయడంలోను లేదా కంపెనీ వ్యయంతో శిక్షణలు, అవగాహన సందర్శన మరియు ప్రదర్శనలను కంపెనీ ఏర్పాటు చేయవలెను.

5.17 ఈ ఒప్పందంలో ఇంకా ఎక్కడైననూ పేర్కొన్న ఏదైనను ఏమి ఉన్నప్పటికిని, కంపెనీచే సమ్మతి అనంతరం జరిగిన ఏదైనా నష్టం లేదా ధ్వంసమునకు సంబంధించి రైతుకు ఎటువంటి బాధ్యత ఉండదు మరియు పంట కోత కోసిన కార్యకలాపముల అనంతరం అన్ని వ్యయములు, నష్ట పూచీలకు, అమ్మకాలు మరియు వ్యూహ రచనలకు కంపెనీ ఒక్కటే బాధ్యత వహించవలెను.

5.18 కంపెనీ అరటి పండ్ల ఉత్పత్తి, ఉత్పత్తి స్థలం, ఆస్తులకు ఏదైనా నష్టం, ధ్వంసం వాటిల్లినపుడు మరియు దానిచే సరఫరా చేయబడిన ఉత్పత్తుల గురించి ఉత్పన్నమయిన ఏదైనా న్యాయపరమైన పరిణామమునకు కంపెనీ సాధారణంగా బాధ్యత వహించవలెను.

6. <u>పంటను బట్వాడా చేయడం</u>

6.1 రైతు మరియు కంపెనీ మధ్య పరస్పరం అంగీకారం తెలిపిన కార్యక్రమం ప్రకారం ఎపుడూ పంట కోత నిర్వహించాలి. పంటకోతను కంపెనీచే అధికారమీయబడిన ప్రతినిధి సమక్షంలో నిర్వర్తించవలెను. రైతు ఇందు మీదట కాలపరిమితి కాలంలో ఏ సమయములోనైనను, ఈ ఒప్పందం ప్రకారం కంపెనీకి బట్వాడా చేయుటకు ఉద్దేశించిన ఉత్పత్తిలో ఏదైనా భాగమును అతని యొక్క / ఆమె యొక్క సొంత నిర్ణయం పైన గాని లేదా ఎవరేని ఇతర పక్షకారు ద్వారాగాని, ఏదైనా ఇతర ఉత్పత్తి / పండ్లు మరియు అటువంటి వాటితో పాటు ఎవరైనా మూడవ పక్షకారుకు అమ్ముటకు ప్రయత్నించరాదు. కంపెనీ సమ్మతి మరియు హాజరు లేకుండా రైతుచే పంట కోత నిర్వర్తించబడినచో అది రైతుచే ఒప్పంద భంగము చేయబడినట్లు అగును. ఒప్పంద భంగముపై కంపెని సముచితమైన

చర్యలు తీసుకొనవలెను.

6.2 రైతు, అతని యొక్క / ఆమె యొక్క పొలంలో అరటి పండ్ల పంటను కోయుటకు / కోతను నిర్వహించుటకు అతని యొక్క / ఆమె యొక్క వ్యయంతో పని వానిని ఏర్పాటు చేయవలెను.

6.3 అరటి పండ్ల పొలం నుండి బయటకు అరటి పండ్లు / గెలలను త్రోసుకొని పోవుటకు ఒక్కొక్క కిలోకు (తరగతి పరిమాణం ఎ+బి+సి) రూ.................ప్రస్తుతం అమలులో ఉన్న నిర్ధారిత పైకం వంతున పనివారలకు కంపెనీ ఏర్పాటు చేయవలెను. అరటి పండ్లను తీసుకొని ప్రస్తుతం అమలులో ఉన్న చార్జీలు ఒప్పంద నిబంధనల ప్రకారం కంపెనీచే చెల్లింపు చేయనగును లేదా రైతుచే ఒప్పంద నిబంధనల ప్రకారం భరింప చేయబడనగును.

6.4 రవాణా వాహనం పొలంలోకి వెళ్ళలేకపోయినట్లయితే, అరటి పండ్లను అరటిపండ్ల ప్యాకింగు / ప్రాసెస్సింగు స్థలము వద్దకు తరలించుటకు రైతు ఏర్పాటు చేయవలసి ఉంటుంది. దానికి అయ్యే వ్యయమును కంపెనీ భరించవలెను.

6.5 రైతు అతని యొక్క / ఆమె యొక్క పొలంలో అరటి పండ్లను ప్రాసెస్సింగు చేయుటకై సకాలంలో సరిపడినంత నీటిని ఏర్పాటు చేయవలెను.

6.6 కోత కోసిన ఉత్పత్తిని అనుబంధం 'డి'లో సంక్షిప్తంగా చేసిన వివరణల ప్రకారం వ్యవసాయ క్షేత్రంలోనే కంపెనీ ఎ,బి,సి తరగతులుగా విభజించవలెను. గ్రేడింగు, ఎంపిక చేయు నిమిత్తం అయ్యే కూలీ ఛార్జీలను మొత్తం కంపెనీయే భరించాలి.

6.7 ఒప్పందపు నిబంధనల ప్రకారం నాణ్యత మరియు ప్యాకేజింగుకు సంబంధించి కంపెనీ నిర్ణయం మూడవ పక్షకారు తనిఖీకి లోబడి వుండాలి.

6.8 ప్రాజెక్టు కాలంలో, కంపెనీ ఈ వ్యవసాయ ఒప్పందం క్రింద అనుబంధం 'డి'లో నిర్ధిష్టపరచిన కనీస నాణ్యత ప్రమాణాలు గల అరటిపండ్లను రైతు నుండి కొనుగోలు చేయడానికి బద్ధమై ఉండవలెను.

6.9 కంపెనీ వారాంతపు కోత సూచిక (షెడ్యూలు)ను తయారు చేసి రైతుకు బట్వాడా

చేయవలెను, దాని ప్రకారం రైతు కోసిన అరటిపండ్లను పొలం నుండి కంపెనీ రవాణా వాహనమునకు తరలించ వలసి ఉంటుంది.

7. <u>ధరల నిర్ధారణ :</u>

7.1 ఎంపిక 1 : అనుబంధం 'డి' లో పేర్కొన్న నమూనాలు గల అరటి పండ్లను కనీస గ్యారంటీ ధర రూ................వంతున కంపెనీ సేకరించవలెను.

ఎంపిక 2 : అనుబందం 'డి' లో పేర్కొన్న నమూనాలు గల అరటి పండ్లను పరస్పరం అంగీకరించిన ధర వంతున కంపెనీ సేకరించవలెను, అయితే, అది కనీస గ్యారంటీ ధరకంటె తక్కువగా ఉండరాదు.

ఎంపిక 3 : అనుబంధం 'డి' లో పేర్కొన్న నమూనాలు గల అరటి పండ్లను ఆ ప్రాంతంలో పంట కోత కోయు కాలంలో వర్తమాన మార్కెటు ధరను అంగీకరించిన మీదట కంపెనీ సేకరించవలెను, అయితే, అది కనీస గ్యారంటీ ధర కంటే తక్కువగా ఉండరాదు.

ఎంపిక 4 : అనుబంధం 'డి' లో పేర్కొన్న వివరణలు గల అరటి పండ్ల సేకరణ ధరను, పరస్పరం అంగీకరించిన ధర మరియు పరస్పరం అంగీకరించిన ధర కంటే ఎక్కువగా ఉన్న మార్కెటు రేటులోని హెచ్చు తగ్గులను పరిశీలిస్తూ లెక్కకట్టవలెను. మార్కెటు రేటు హెచ్చుతగ్గుల (ఎక్కువ) యొక్క కొంత పరిమితి వరకు పరస్పరం అంగీకరించిన గ్యారంటీ ధరలో ఎటువంటి మార్పు చేయరాదు, అయితే వర్తమాన మార్కెటు రేటు హెచ్చు తగ్గుల (ఎక్కువ) యొక్క అంగీకరించబడిన పరిమితికి మించి ఉన్నదని అభిప్రాయపడిన యెడల ధర (వర్తమాన మార్కెటు రేటు మరియు పరస్పరం అంగీకరించబడిన ధర)లో నిర్ధారించిన వ్యత్యాసపు శాతమును పరస్పరం అంగీకరించబడిన ధరకు కలుపవలెను.

8. <u>చెల్లింపు నిబంధనలు</u>

8.1 బట్వాడాను అంగీకరించిన వెంటనే కంపెనీ చెల్లింపు చేయవలెను. రైతు ఆధార్

నెంబరు, బ్యాంకు అకౌంటు వివరాలు (నగదు చెల్లించబడదు) ఇవ్వవలెను, చెల్లింపు చేయబడవలసిన అవసరమగు ఆర్.జి.ఎస్ వివరాలతో ఐఎఫ్ఎస్ కోడ్ నిమిత్తం రద్దు చేసిన చెక్కును కూడ సమర్పించవలెను.

9. <u>రహస్యము, పోటీ తత్వం లేకుండుట :</u>

9.1 ప్రాజెక్టును అమలు చేయడం కోసం అవసరమగు సాంకేతిక పరిజ్ఞానము, సమాచారమును పొందుటకు వీలుగా కంపెనీ చెప్పుకోదగ్గ డబ్బు మొత్తమును పెట్టుబడి పెట్టవలయునని రైతు ఇందు మూలముగా అంగీకరించి, సమ్మతించవలెను. అందువల్ల రైతు అరటిపండ్ల అభివృద్ధికి ముడిపడి ఉన్న లేదా సంబంధించిన అన్ని సాంకేతిక పరిజ్ఞానం మరియు సాంకేతిక సమాచారంలను కోతకు ముందు మరియు కోతకు అనంతరం సాంకేతిక విద్య / విజ్ఞానములు అదే విధంగా ప్రాసెసింగ్ సాంకేతిక విద్య / విజ్ఞానములు మరియు పక్షకారుల మధ్య అంగీకరించబడిన వాణిజ్యములకు పరిమితం కానట్టి వాటితో సహా, ప్రాజెక్టుకు సంబంధించి ఏదైనా రహస్యము మరియు సమాచార మంతటిని భద్ర పరచవలసిన అవసరం ఎంతైనా ఉంది. కంపెనీతో అంగీకరించబడిన షరతులను బట్టి, ఈ ఒప్పందం ప్రకారం ప్రాజెక్టును నిర్వహించు ఏకైక ప్రయోజనం కానట్టి ఏదైనా అట్టి పైన పేర్కొన్న సమాచారమును రైతు వెల్లడించరాదు లేదా ఉపయోగించరాదు.

9.2 ఈ ఒప్పందం యొక్క కాలపరిమితి కాలంలో, రైతు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా కాని ప్రపంచంలోని ఏ భాగములోనైనా కంపెనీతో పోటీ పడరాదు మరియు భారతదేశంలోను లేదా విదేశంలోను అరటి పండ్ల అభివృద్ధి, ప్రాసెస్సింగు మరియు అమ్మకంలో ఏదైనా మూడవ పక్షకారుతో రైతు సహకరించ రాదు. అంతేకాకుండా, రైతు ఈ ఒప్పందపు కాలపరిమితి తరువాత ఎప్పుడైనను, ప్రపంచంలో ఎక్కడైనను అరటిపండ్ల అభివృద్ధి మరియు / లేదా అమ్మకం కొరకు ఈ ఒప్పందం క్రింద దీనికి వెల్లడించినట్లు కంపెనీ యొక్క యాజమాన్య సాంకేతిక పరిజ్ఞానమును

తాను స్వయంగా గాని లేదా ఏదేని ఇతర పక్షకారు ద్వారా ఉపయోగించుటకు ప్రయత్నించరాదు.

9.3 ఈ ఒప్పందపు కాలపరిమితి కాలంలో, రైతు అట్టి ప్రయోజనం కొరకు అభివ్యక్తముగా అంగీకరించిన నిబంధనల ప్రకారం తాను కంపెనీ పూర్వ వ్రాత పూర్వకమైన సమ్మతి పొందిననే తప్ప, ప్రత్యక్షముగా కాని లేదా పరోక్షముగా గాని ఏవేని అరటి పండ్లను కంపెనీ కానట్టి ఇతర పక్షకారుకు అమ్మరాదు. కంపెనీ తీసుకోనట్టి అరటిపండ్ల ఉత్పత్తి పరిమాణమునకు వ్రాతపూర్వకమైన సమ్మతి అవసరం లేదు.

10. <u>రైతు యొక్క హక్కులకు రక్షణ</u>

10.1 ఒప్పందము రైతు యొక్క భూమి అతని యాజమాన్యపు హక్కు, స్వాధీనతపై ఎటువంటి ప్రభావంతం చూపదు.

10.2 కంపెనీ ఒప్పందపు కాలపరిమితి పూర్తయిన మీదట రైతు భూమిలో నిర్మించిన కట్టడములు ఏవైనా ఉన్న యెడల వాటిని తన సొంత వ్యయంతో తొలగించవలెను.

10.3 ఎదుర్కోలేని విపత్తుల ఫలితంగా జరిగిన పంట నష్టం వలన బట్వాడా చేయని సందర్భములో, ఉత్పత్తి బట్వాడా లేదా కంపెనీకి జరిగిన నష్టం విషయంలో రైతు బాధ్యత వహించడు.

11. <u>వివాద పరిష్కార యంత్రాంగం</u>

11.1 ఈ ఒప్పందం నుండి లేదా దానికి సంబంధించి ఏదైనా వివాదము, తర్కము లేదా విభేదము ఉత్పన్నమయినప్పుడు, పక్షకారులు ముందుగా అట్టి వివాదములు, తర్కము లేదా విభేదములకు రాజీ చేసుకోవడం ద్వారా సామరస్యంతో పరిష్కరించుకొనుటకు ప్రయత్నించవలెను.

11.2 ముప్పది దినముల కాలపరిమితి లోపల పరస్పర అంగీకారం / రాజీ ద్వారా వివాదమును పరిష్కరించుకొనుటకు విఫలమయిన యెడల, అప్పు, ధరల హామీపై రైతుల (సాధికారత, రక్షణ) ఒప్పందము మరియు వ్యవసాయ సేవల ఆర్డినెన్సు

(అధ్యాదేశము), 2020 (2020లోని 11వ ఆర్డినెన్సు) మరియు దాని క్రింద చేయబడిన ధర హామీపై రైతుల ఒప్పందము, వ్యవసాయ సేవలు (వివాద పరిష్కారము) నియమావళి, 2020 ప్రకారం నియోగించబడిన, నిర్వచించబడిన సమర్థ సాధికార సంస్థచే వివాదము, తర్కము లేదా ప్రతిష్టంభన తుదిగా పరిష్కరించబడవలెను.

12. <u>వివిధ విషయములు :</u>

12.1 రైతు స్వతంత్ర పక్షకారుగా ఉండవలెను మరియు అసోషియేషను, భాగస్వామ్యము లేదా జాయింట్ వెంచర్ (సంయుక్త యాజమాన్యం) ఏర్పాటు చేయడానికి యజమాని మరియు ఏజెంటు లేదా యజమాని మరియు ఉద్యోగి గురించి కంపెనీ మరియు రైతు మధ్య సంబంధం ఏర్పాటు చేయడానికి ఈ ఒప్పందమును అన్వయించుకోరాదు.

12.2 ఈ ఒప్పందమును ఉభయ పక్షకారులు వ్రాతపూర్వకముగా సంతకం చేసిననే తప్ప, మార్పుచేయరాదు, సవరణ చేయరాదు లేదా మార్చరాదు.

12.3 ఒప్పందము దాని యొక్క అనుబంధములతో సహా, పక్షకారుల మధ్య మొత్తం ఒప్పందమును పొందు పరచవలెను మరియు ఇందు మీదట విషయాంశంపై పక్షకారుల మధ్య అన్ని పూర్వ ఒప్పందములు, ఏర్పాట్లు మరియు అవగాహన పత్రములు, మౌఖిక లేదా వ్రాత పూర్వకమైన వాటిని రద్దు చేయవలెను.

12.4 ఇతర పక్షకారు యొక్క పూర్వ వ్రాత పూర్వకమైన సమ్మతి లేకుండా పక్షకారు ఈ ఒప్పందం లేక పత్రం ప్రకారం పక్షకారు దాని యొక్క బాధ్యతలు లేదా హక్కులు అన్నింటిని లేదా వాటిలో ఏదైనా భాగాన్ని అప్పగించ (అస్సెన్) రాదు లేదా భారగ్రస్తం (ఎన్‌కంబర్) చేయరాదు.

12.5 ఒప్పందమును రెండు దస్తావేజు ఎదురు ప్రతులలో (కౌంటరు పార్ట్స్) దానిలో ప్రతీది ఒరిజినలు అయి ఉండవలెను, అయితే దానిలోని అన్నింటిని ఒక దస్తావేజు (పత్రం)గా ఏర్పాటు చేయవలెను.

12.6 ఈ ఒప్పందములో ఉపయోగించిన అన్ని శీర్షికలు సౌలభ్యం కోసమే ఉపయోగించడమైనది, ఈ ఒప్పందమును అన్వయించుకొనుటకు లేదా అర్థాన్వయం చేయుటకు వీటిని భావించ రాదు.

12.7 ఇందుకు, పక్షకారుల ప్రయోజనం, మరియు వారి యొక్క ఆయా వారసులు, అస్సైన్‌ల (అప్పగింత పొందిన వారి) ప్రయోజనం కోసం ఈ ఒప్పందపు నిబంధనలు ఏవియు వర్తించవు, బద్ధమై ఉండవు మరియు అలవాటు వలన నొప్పి కలుగకుండా చేయవు. పక్షకారు (ఈ ఒప్పందం లేక పత్రం ప్రకారం దాని యొక్క కర్తవ్యముల నుండి విడుదల అవ్వకుండా) దాని యొక్క తగినంతగా వ్యాపారం లేదా ఆస్తులు అన్నింటికి తర్వాత వచ్చు ఏదైనా మూడవ పక్షకారుకు ఈ ఒప్పందమును అసైన్ చేసిననే తప్ప, ఇతర పక్షకారుని యొక్క పూర్వ వ్రాత పూర్వకమైన సమ్మతి లేకుండా ఈ ఒప్పందమును పక్షకారు అస్సైన్ చేయరాదు.

12.8 ఈ ఒప్పందం యొక్క ఏదైనా నిబంధన చెల్లనిది, చట్టవిరుద్ధమైనది లేదా అమలుకు వీలు కానిది అయిన సందర్భంలో, అది ఆచరణీయమైనంత మేరకు, చెల్లుబడి, చట్టబద్దత మరియు అమలు చేయదగినదిగా మరియు ఆచరణీయమైనంత దగ్గరగా పక్షకారుల ఉద్దేశమును నిలిపి ఉంచడానికి వీలుగా మార్పు చేయవలెను మరియు మిగిలిన నిబంధనల యొక్క చెల్లుబడి, చట్టబద్ధత, అమలు చేయదగినతనమును తద్వారా ఏ విధముగానైనను ప్రభావము చూపవు లేదా బలహీనపరచవు.

12.9 ఉభయ పక్షకారులచే సవరణ వ్రాతపూర్వకముగా ఉండి, సంతకం చేయబడిననే తప్ప ఈ ఒప్పందంలోని ఏదైనా నిబంధన యొక్క ఏ సవరణ చెల్లుబడి కాదు. హక్కు పరిత్యాగం వ్రాత పూర్వముగా ఉండి హక్కు పరిత్యాగపు పక్షకారుచే సంతకం చేయబడిననే తప్ప ఈ ఒప్పందంలోని ఏదైనా నిబంధన యొక్క ఏ హక్కు పరిత్యాగం చెల్లుబడికాదు. ఈ ఒప్పందంలోని ఏదైనా ఉల్లంఘన యొక్క ఏ పక్షకారు ద్వారా అయినను ఏ హక్కు పరిత్యాగం దీని క్రింద ఏ ఇతర ఉల్లంఘనకు విస్తరింపజేసినట్లు లేదా ఏదేని ఇతర అట్టి సంఘటన రీత్యా

ఉత్పన్న మయిన ఏవేని హక్కులకు ఏ విధముగాను ప్రభావము చూపినట్లు భావించరాదు.

12.10 (ఇతర పక్షకారుకు వ్రాత పూర్వకముగా ఇతర విధముగా తెలియజేసిననే తప్ప) ఈ క్రింది చిరునామాకు నోటీసును తిరుగు రసీదుతో రిజిస్టరు పోస్టు ద్వారా పంపిన లేదా వ్యక్తిగతముగా బట్వాడా చేసినట్లయితే, దీనిలో పక్షకారులకు నోటీసును అందజేయవలసిన అవసరం యున్నప్పుడు వ్రాత పూర్వకమైనదిగా వుండవలెను మరియు తగిన విధముగా అందజేయవలెను.

కంపెనీ :-

..................................................

..................................................

..................................................

రైతు :-

రైతు పేరు :- .....................................

చిరునామా .....................................

..................................................

..................................................

12.11 ఈ ఒప్పందములో ఏమి ఉన్నప్పటికిని మరియు ఇందులో ఏమి తెలియజేసినప్పటికిని ఈ ఒప్పందంలోని ఏవైనా లేదా అన్ని నిబంధనలు ధరహామీపై రైతుల (సాధికారత, రక్షణ) ఒప్పందము మరియు వ్యవసాయ సేవల ఆర్డినెన్సు (అధ్యాదేశము) 2020 (2020లోని 11వ ఆర్డినెన్సు) యొక్క నిబంధనలను ఉల్లంఘించిన యెడల, ఒప్పందము చెల్లనిదిగా ఉండవలెను మరియు అటు పిమ్మట, ఈ ఒప్పందము యొక్క రద్దులో నుండి ఖర్చు చేసిన ఏదైనా ఆర్థిక భారమును కంపెనీ భరించవలెను.

అందుకు సాక్ష్యంగా దినమున, సంవత్సరమున మొదట పైన వ్రాసిన పక్షకారులు

ఇందుకు దానికి ఈ ఒప్పందమునకు మరియు దాని యొక్క ఒక దస్తావేజు ఎదురు ప్రతికి వారి యొక్క సంబంధిత పనివారలను కూర్చి, సంతకం చేయవలెను.

.........................చే సంతకం చేయబడినది, బట్వాడా చేయబడినది.

"రైతు పేరు :

సమక్షంలో :

"కంపెనీ"చే

సంతకం చేయబడినది మరియు :

బట్వాడా చేయబడినది

కంపెనీ పేరు

దాని తరపున

.............................................

సమక్షంలో

అధికారం పొందిన సంతకం చేసిన వ్యక్తి

**అనుబంధముల జాబితా**

**అనుబంధం 'ఏ' :** పంట కోత వద్ద గెల ఎంపిక, గ్రేడింగు చేయు మార్గదర్శక సూత్రములు

**అనుబంధం 'బి' :** తూకం, చెల్లింపు మార్గదర్శక సూత్రములు

**అనుబంధం 'సి' :** అరటి పండ్ల పొలం విలువ మదింపుకు వర్కింగ్ మోడల్

**అనుబంధం 'డి' :** అరటి పండ్ల నాణ్యత ప్రమాణాలు

**అనుబంధం 'ఏ' :** పంట కోత వద్ద గెల ఎంపిక, గ్రేడింగ్ మార్గదర్శక సూత్రములు

1) అంగీకరించదగిన గెలలు :

- పరస్పరం అంగీకరించిన ప్రమాణములను నిర్వచించవలెను.

2) పాక్షికముగా అంగీకరించబడిన గెలలు :

– పరస్పరం అంగీకరించిన ప్రమాణములను నిర్వచించవలెను.

3) తీసివేసిన (తొలగించిన) గెలలు :

– పరస్పరం అంగీకరించిన ప్రమాణములను నిర్వచించవలెను.

**అనుబంధం 'బి' :** తూకం, చెల్లింపు మార్గదర్శక సూత్రములు

ఎ. తూకం :

i) అంగీకరించదగిన గెలలను కోయవలెను, అడుగున డి–హ్యాండింగు చేయవలెను. ఎంపిక చేసిన పనివారలు మాత్రమే చేసిన పనివారలు మాత్రమే పెట్టెలు / వెదురు బుట్టలలో వేసి తూకం తీయవలెను.

ii) పంట కోత సూపర్‌వైజరు రైతులతోను లేదా అతని / ఆమె యొక్క ప్రతినిధి తత్సమానమైన నికర బరువును రికార్డు చేయవలెను.

iii) పెట్టెలు / వెదురు బుట్టలతో లోడు చేసిన వాహనమును తూకపు తూనిక వద్ద రైతు యొక్క సొంత వ్యయంతో తూకము చేయవలెను, ప్యాకింగు సామాగ్రి, అనగా బాక్సులు / వెదురు బుట్టల బరువును తగ్గించిన పిమ్మట, అరటి పండ్ల నికర బరువును లెక్కకట్టవలెను.

బి. చెల్లింపు చేయుటకు ప్రాతిపదిక :

| ఇన్వాయిస్ అంశం | లెక్కకట్టిన మొత్తం |
|---|---|
| అరటి పండ్లను (మంచి నాణ్యత)లో భాగముగా స్వీకరించడమైనది | ఆధార విలువ బి1) : నికర బరువు కేజి (ఎ+బి+సి) పరస్పరం అంగీకరించిన మార్కెటు రేటు (రూ 1 కేజి) పరస్పరం అంగీకరించిన పంట కోత వ్యయం అనగా మొత్తం కోత కోసిన అరటిపండ్ల ఘనపరిమాణం (ఎ+బి+సి) పై ఒక్కొక్క కిలోకు రూ.................ను తగ్గించిన పిమ్మట మార్కెటు రేటును నిర్ధారణ చేయవలెను. |

**అనుబంధం 'సి' :** అరటి పండ్ల పొలం విలువ మదింపుకు వర్కింగ్ మోడల్

ఎ. మాసం వారీగా విలువ మదింపు, నివేదికలు

– పరస్పరం విలువ మదింపు పద్ధతిని నిర్వచించవలెను

బి. రేటింగు పద్ధతి

– పరస్పరం విలువ మదింపు పద్ధతిని నిర్వచించవలెను.

**అనుబంధం 'డి' :** అరటి పండ్ల నాణ్యత ప్రమాణాలు

ప్రత్యేక వివరణలు

i) తరగతి –ఎ పట్ల లోపాలను వదలి వేయడం

– పరస్పరం లోపాల వివరాలను మరియు వాటిని వదలివేయు పరిమితిని నిర్వచించవలెను.

ii) తరగతి –బి పట్ల లోపాలను వదలి వేయడం

– పరస్పరం లోపాల వివరాలను మరియు వాటిని వదలివేయు పరిమితిని నిర్వచించవలెను.

iii) లోపాలను వదలి వేయకుండుట

– పరస్పరం లోపాల వివరాలను మరియు వాటిని వదలివేయు పరిమితిని నిర్వచించవలెను.

iv) పండ్ల జీవిత కాలం, వ్యాసం, పొడవు, పంటకోత కోయు దశలో దగ్గర వున్న పండ్ల సంఖ్య మరియు కార్యపర ఆకుల సంఖ్య.

| | |
|---|---|
| పండ్ల జీవితకాల వారం | సీజనలు పరిస్థితి ఆధారం గాను మరియు క్యూ ఎ శాఖ నుండి కోత కోయు సూచన ప్రకారం (అనేక విధములుగా 8-16 వారాల నుండి) |
| పంట కోత కోయునపుడు ఆకులు | కనీసం 5 కార్యపర ఆకులు |
| పరిమాణం (క్యాలిబ్రేసన్) | 44-46 క్యాలిపర్ (రెండవ చేతి మధ్య వ్రేలు) |
| వ్రేలు పొడవు (అంగుళములు) | గుజ్జు పొడవు కనీసం 7 అంగుళములు |
| వ్రేళ్ళ / చేతి సంఖ్య | కనీసం 12 |